B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మే 24, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# శాంతి మార్గం అనుసరణీయం

అశాంతి, అసూయను అధిగమించాలి

బుద్ధుని సందేశం దేశానికి అవసరం

శాంతిని పరిరక్షించే బాధ్యత అందరిది

బుద్ధపూర్ణిమ వేడుకల్లో సీఎం రేవంత్

గౌతమ బుద్ధుడు చేసిన బోధనల్లో 'ధ్యానాన్ని ఒక పనిగా చేయడం కాదు.. ప్రతీ పనిని ధ్యానంగా చేయాలి' అనే బోధన తనకు ఎంతో ఇష్టమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇది పైకి రెండు లైన్లుగా కనిపిస్తుందిగానీ, అర్థం చేసుకుంటే ప్రపంచ పరిజ్ఞానమంతా అందులో ఉందన్నారు. 2

## త్వరలో మేడిగడ్డకు సీఎం రేవంత్

కాళేశ్వరం బ్యారేజీలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు: మంత్రి ఉత్తమ్



2



2

## బీఆర్ఎస్‌కు10 ఏళ్ళు పట్టింది.. కాంగ్రెస్‌కు 5 ఏళ్ల పాలన గగనం: కిషన్‌రెడ్డి



## హత్యకు జూపల్లిదే బాధ్యత

మంత్రివర్గం నుంచి ఆయనను బర్తరఫ్ చేయాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్

వనపర్తి, మే 23 : బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డిది రాజకీయ హత్యేనని, మంత్రి జూపల్లి దీనికి బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. జూపల్లిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గులాబీ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులు, హత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు రాష్ట్రంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, కార్యకర్తలను తామే రక్షించుకుంటామని పేర్కొన్నారు. హత్యకు గురైన బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గడచిన ఐదు నెలల్లో ఎన్నో హత్యలు జరిగాయని తెలిపారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనకు ఇది

(మిగతా 2వ పేజీలో)

## పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

పోలింగ్ రోజున ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లి

పిన్నెల్లి కోసం పోలీసుల గాలింపు

ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి

పిన్నెల్లిని జూన్ 6 వరకు అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు



2



## చిన్నారితో సరదాగా ఆడుతూ... మెట్రో రైలులో ప్రయాణించిన రాహుల్

ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గం అభ్యర్థి కన్హయ్యతో కలిసి ప్రయాణం

సామాన్యులతో ముచ్చటించి... సెల్ఫీలు దిగిన రాహుల్ గాంధీ 2

మెట్రో రైడ్ ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేసిన కాంగ్రెస్ నేత

## అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు..

ప్రతిపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ



అధికారం కోసం విపక్ష ఇండియా కూటమి నేతలు ఎంతకైనా తెగిస్తారని ప్రధాని మోదీ ఘాటు విమర్శలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా హర్యానాలోని భివానీ-మహేంద్రగఢ్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. "2024 ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయి. ఇండియా కూటమి మతం, కులం, రాజవంశ రాజకీయాలతో ఓట్ల లబ్ధి పొందాలని చూస్తుంది. ఎన్నికల్లో లబ్ధి పొందడానికి దేశ విభజనకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కోటాను పణంగా పెట్టి మత ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం. మైనారిటీ వర్గాలని చెప్పుకుంటూ అక్రమంగా వలస వచ్చిన వారికి ఓబీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు టీఎంసీ ప్రయత్నించగా హైకోర్టు బెంగాల్ ప్రభుత్వ వాదనను తిరస్కరించింది.



## కార్పొరేట్ కోసమే బీజేపీ పనిచేస్తోంది

హైదరాబాద్, మే 23 : దేశ ప్రజల కోసం కాంగ్రెస్ పనిచేస్తుంటే.. బహుళ జాతి కంపెనీల కోసమే బీజేపీ పనిచేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశ వనరులు, సంపద ప్రజలకే చెందాలని తమ నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పోరాడుతుంటే.. దేశంలోని ఆస్తులు, వ్యవస్థలను అమ్మి కొన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు మోదీ సర్కారు యత్నిస్తోందని ఆరోపించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అమర్జిత్ కౌర్‌కు మద్దతుగా ప్రచార సభల్లో భట్టి ప్రసంగించారు. 'భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, జనాభా దామాషా పద్ధతిన రిజర్వేషన్లు ఉండాలని, ప్రజలకు సంపదను పంచాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో పాదయాత్ర నిర్వహించారు. కానీ అధికార బీజేపీ ఓబీసీ, బీసీ, ఎస్సీల రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతోంది.' అని ఆరోపించారు.

# వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నేత హత్య..

**కల్లం వద్ద నిద్రిస్తుండగా నరికి చంపిన దుండగులు**

**రాజకీయ కక్షలే కారణమంటూ కుటుంబ సభ్యుల ఫిర్యాదు**

**మంత్రి జూపల్లి, అనుచరుల ప్రమేయం ఉందన్న బీఆర్ఎస్**

**మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్**

**హత్యకు భూతగాదాలు, ఆర్థిక లావాదేవీలే కారణం**

**పరాకాష్ఠకు చేరిన బీఆర్ఎస్ శవరాజకీయాలు: జూపల్లి**



హైదరాబాద్, మే 23 : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో బొడ్డు శ్రీధర్‌రెడ్డి (52) అనే బీఆర్ఎస్ నాయకుడు దారుణ హత్యకు గురయ్యారు. బుధవారం అర్ధరాత్రి తన సొంత పొలంలోని కల్లం దొడ్డి వద్ద నిద్రిస్తున్న శ్రీధర్‌రెడ్డిని దుండుగులు గొడ్డలితో నరికిచంపారు. ఈ హత్యకు రాజకీయ కక్షలే కారణమని మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, బీఆర్ఎస్ నేతలు మృతదేహంతో ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు ప్రకారం.. శ్రీధర్‌రెడ్డి బీఆర్ఎస్‌లో కీలక నాయకుడిగా, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్నారు. కాగా, కల్లం వద్ద మిర్చి నిల్వలు ఉండటంతో కొద్దిరోజులుగా ఆయన అక్కడే నిద్రిస్తున్నారు. బుధవారం రాత్రి కూడా అక్కడే నిద్రించారు. అయితే.. గురువారం ఉదయం కల్లం వద్దకు పాలు పితకడానికి వెళ్లిన శ్రీధర్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి.. తన కుమారుడు హత్యకు గురై విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే గ్రామస్థుల సాయంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. డాగ్‌స్క్వాడ్‌తో పరిసర ప్రాంతాలను తనిఖీ చేయగా, ఒక పాయింట్ వద్దకు వెళ్లి డాగ్‌స్క్వాడ్ తిరిగి వచ్చింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తన కుమారుడిపై హత్యకు కుట్ర చేశారని మృతుడి తండ్రి శేఖర్‌రెడ్డి ఆరోపించారు. పలుమార్లు తనకు మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కృష్ణప్రసాద్‌ల నుంచి ప్రాణహాని ఉందని చెప్పాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఐపీసీ సెక్షన్ 302 కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వనపర్తి సీఐ నాగభూషణ్‌రావు తెలిపారు.

## త్వరలో మేడిగడ్డకు సీఎం రేవంత్

**కాళేశ్వరం బ్యారేజీలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు: మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్: నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ సిఫార్సులకు అనుగుణంగా.. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. వానాకాలం ప్రారంభానికి ముందే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. తాను, సీఎం రేవంత్‌రెడ్డి కలసి నాలుగైదు రోజుల్లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సందర్శనకు వచ్చి పునరుద్ధరణ పనులను పరిశీలిస్తామని చెప్పారు. గురువారం సచివాలయంలో నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్‌కుమార్, ఈఎన్‌సీ (ఓఅండ్ఎం) బి.నాగేంద్రరావు, మేడిగడ్డ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ డైరెక్టర్ దేశాయ్‌లతో ఉత్తమ్ సమావేశమయ్యారు. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన ఏడో నంబర్ బ్లాకులోని గేట్లను పైకి ఎత్తే ప్రక్రియను ప్రారంభించామని మంత్రికి ఎల్అండ్‌టీ సంస్థ డైరెక్టర్ వివరించారు. బ్యారేజీకి గ్రౌంటింగ్ పూర్తి చేయడంతోపాటు ఏడో బ్లాకు పునాదుల కింద షీట్‌పైల్స్ వేస్తామని తెలిపారు.



# శాంతి మార్గం అనుసరణీయం

**అశాంతి, అసూయను అధిగమించాలి**

**బుద్ధుని సందేశం దేశానికి అవసరం**

**శాంతిని పరిరక్షించే బాధ్యత అందరిది**

**బుద్ధపూర్ణిమ వేడుకల్లో సీఎం రేవంత్**

హైదరాబాద్, మే 23 : సమాజంలో అశాంతి, అసూయను అధిగమించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌లో జరిగిన బుద్ధ పూర్ణిమ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త నిఖాయ నాలుగో నిఘంటువును ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహాబోధి బుద్ధ విహార్‌కు రావడం గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని సంతోషం వ్యక్తంచేశారు. గౌతమ బుద్ధుడి బోధనలు అందిరికీ అవసరమని పేర్కొన్నారు. రాజ్యం, అధికారం ఉండీ వాటిని కాదని 29 ఏండ్ల వయసులోనే శాంతి కోసం బుద్ధుడు ఆలోచించాడని గుర్తుచేశారు. ప్రస్తుతం సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమని తెలిపారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉన్నదని చెప్పారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉన్నదని, ఈ సూక్తి నుంచి ఎంతో స్ఫూర్తిని పొందినట్టు చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని తెలిపారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ధ్యాన మందిరం ఆధ్వర్యంలో పాఠశాలను నిర్వహించాలని కోరారు. తెలంగాణలో బుద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. మహాబోధి బుద్ధవిహార్‌కు ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని రేవంత్ తెలిపారు.

## బీఆర్ఎస్‌కు10 ఏళ్ళు పట్టింది.. కాంగ్రెస్‌కు 5 ఏళ్ల పాలన గగనం: కిషన్‌రెడ్డి



ఖమ్మం: సీఎం రేవంత్‌కు రైతుల కంటే ఎన్నికలే ముఖ్యమని అన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ చేస్తమన్నారు.. ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారనిపేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హామీలను, గ్యారంటీలను ఏ ఒక్కటి అమలు చేసే పరిస్థితిలో లేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒక్కటేనని, రెండు పార్టీలకు నైతిక విలువలు లేవన్నారు. బీజేపీ పార్టీకి అనుకూలంగా, ప్రజలు సానుకూలంగా స్పందించారని, డబుల్ డిజిట్‌తో విజయకేతనం ఎగురవేస్తామనే ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. బీజేపీని ఏ విధంగా ఆదరించబోతున్నారో లోక్ సభ ఎన్నికలో చూడబోతున్నారు. కేసీఆర్ పాలనపై విసిగిపోవడంతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు సమర్థించారు. 2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9న మాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు అగస్ట్‌కు ఎందుకు వాయిదా వేశారో చెప్పాలి. పాత రుణాలు చెల్లించక పోవడంతో కొత్త రుణాలను బ్యాంకులు ఇవ్వడం లేదని, రైతులు వ్యవసాయానికి పెట్టుబడి ఎక్కడ నుంచి తెచ్చుకోవాలో సీఎం రేవంత్ చెప్పాలి.

# హత్యకు జూపల్లిదే బాధ్యత

**మంత్రివర్గం నుంచి ఆయనను బర్తరఫ్ చేయాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్**



వనపర్తి, మే 23 : బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డిది రాజకీయ హత్యేనని, మంత్రి జూపల్లి దీనికి బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. జూపల్లిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గులాబీ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులు, హత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు రాష్ట్రంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, కార్యకర్తలను తామే రక్షించుకుంటామని పేర్కొన్నారు. హత్యకు గురైన బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గడచిన ఐదు నెలల్లో ఎన్నో హత్యలు జరిగాయని తెలిపారు. రేవంత్‌రెడ్డి అసమర్ధ పాలనకు ఇది నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీధర్‌రెడ్డిది రెండో హత్య అని గుర్తుచేశారు. కొల్లాపూర్‌ను జ్యుడీషియల్ ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. 80 ఏండ్లు పైబడిని శ్రీధర్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో హత్యలో మంత్రి జూపల్లి ప్రమేయం ఉందని పేర్కొన్నారని, అలా చెప్పడంతో పోలీసులు తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన చెప్పడం చూస్తుంటే మనసు తరక్కుపోతున్నదని పేర్కొన్నారు. ప్రజాపాలన పేరుకేనని, అడుగడుగునా ప్రతీకార చర్యలు, హత్యలు జరుగుతుంటే ఎంతోకాలం చూస్తూ ఊరుకోబోమని తేల్చి చెప్పారు. తెలంగాణకు హత్యల సంస్కృతి సరికాదని, పదేండ్లు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఆరు నెలలు కూడా దాటని రేవంత్ పాలన అరాచకాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే జరుగుతున్న హత్యలపై ప్రత్యేక జ్యుడీషియల్ టీంతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. హత్యలకు ఫుల్‌స్టాఫ్ పెట్టకుంటే వారి ఇండ్లను ముట్టడించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.



## పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

**పోలింగ్ రోజున ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లి**

**పిన్నెల్లి కోసం పోలీసుల గాలింపు**

**ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి**

**పిన్నెల్లిని జూన్ 6 వరకు అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు**

మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఈవీఎం ధ్వంసం కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న పిన్నెల్లి ఇవాళ ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది. జూన్ 6వ తేదీ వరకు పిన్నెల్లిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. జూన్ 6వ తేదీ ఉదయం 10 గంటల వరకు మాత్రమే తమ ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. పిన్నెల్లి సహా వివిధ కేసులు ఎదుర్కొంటున్న అసెంబ్లీ అభ్యర్థుల ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు నేడు విచారించింది. తాడిపత్రి టీడీపీ అభ్యర్థి అస్మిత్ రెడ్డికి కూడా హైకోర్టులో ఊరట లభించింది. అస్మిత్ రెడ్డిని కూడా జూన్ 6వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని న్యాయస్థానం ఆదేశించింది. కాగా, కోర్టు ఆదేశాల నేపథ్యంలో, పిన్నెల్లి స్పందించారు. న్యాయం గెలిచింది అంటూ ఫేస్ బుక్ లో పేర్కొన్నారు.

## చిన్నారితో సరదాగా ఆడుతూ... మెట్రో రైలులో ప్రయాణించిన రాహుల్

**ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గం అభ్యర్థి కన్హయ్యతో కలిసి ప్రయాణం**

**సామాన్యులతో ముచ్చటించి... సెల్ఫీలు దిగిన రాహుల్ గాంధీ**

**మెట్రో రైడ్ ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేసిన కాంగ్రెస్ నేత**



ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించారు. ఢిల్లీ మెట్రోలో ఆయన ప్రయాణిస్తున్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మెట్రోలో ఆయన సామాన్యులతో ముచ్చటించారు. అడిగిన వారికి సెల్ఫీలు ఇచ్చారు. యువతతో మాట్లాడారు. ఓ చిన్నారితో సరదాగా ఆడుకున్నారు. యువనేతను దగ్గర నుంచి చూసిన కొంతమంది ఫొటోలు తీసుకున్నారు. ఈశాన్య ఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కన్హయ్య కుమార్‌తో కలిసి రాహుల్ గాంధీ మెట్రోలో ప్రయాణించారు. మంగోల్‌పురి ర్యాలీకి వెళుతున్న సమయంలో ఆయన రైల్లో ప్రయాణించారు. రాహుల్ కూడా మెట్రోలో ప్రయాణించిన ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 'ఢిల్లీవాసులతో మెట్రో రైల్లో ప్రయాణించాను. తోటి ప్రయాణికులను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నాను. ఢిల్లీలో మెట్రోను నిర్మించాలనే మా (కాంగ్రెస్) చొరవ ప్రజారవాణాకు ఎంతో సౌకర్యవంతంగా మారిందని నిరూపితమైంది. ఇందుకు చాలా సంతోషంగా ఉంద'ని ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఈ నెల 25న పోలింగ్ జరగనుంది. ప్రచారం ఈరోజుతో ముగిసింది.

# ధాన్యం కొనుగోలులో అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి : చెన్నూరు నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు పాల్పడిన వారిపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెసి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలోని దుబ్బపల్లి, పొన్నారం, దుగ్నేపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దుగ్నేపల్లిలో కాంటా లోపం వల్ల ప్రతి వడ్ల బస్తాకు కిలో నుండి కిలో న్నర తూకం వేసి, రైతులను మోసం చేయడం జరిగిందన్నారు. పొన్నారంలో రైతుల వద్దు కొని, రసీదు ఇచ్చే సమయంలో వడ్లకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు జతచేసి, రైతుల వడ్లలో వారికి కొంత భాగం కేటాయిస్తూ, మోసం చేస్తున్నారని , దుబ్బపల్లిలో ప్రతి లారీకి 8 క్వింటాళ్ల వడ్లు తక్కువగా వచ్చాయనే సాకుతూ రైతులు మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ మూడు వడ్ల కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవినీతిపై పూర్తి ఆధారాలు చూపిస్తూ, ఈ చర్యలు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై, కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెన్నూరు నియోజకవర్గంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, అవకతవకలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీపీ మంత్రి బాపు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సమ్మిరెడ్డి, సోమనపల్లి ఎంపీటీసీ తుమ్మల తిరుపతిరెడ్డి, నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, కిరణ్ , అర్జున్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లన్న లు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్‌కు పర్యావరణ అనుకూలమైన బ్యాటరీతో నడిచే వాహనాలు (2 సంఖ్యలు. వీల్‌చైర్ అలవెన్స్ వాహనాలు మరియు 3 సంఖ్యలు 6-సీటర్ వాహనాలను విశాఖ ఉక్కు కర్మాగారం అందచేసింది.

విశాఖపట్నం వార్త మిర్రర్ ఈ 5 బ్యాటరీతో నడిచే కార్లు KGH ఆసుపత్రి లో పేదలు, వృద్ధులు, వికలాంగులు, గాయపడినవారు, గర్భిణీ స్త్రీలు, తల్లి & బిడ్డ ఇతర నిరుపేదలు KGH ఆవరణలో అంటే క్యాజువాలిటీ/ OP వార్డుకు సంబంధిత విభాగాలు/వార్డులు/ ల్యాబ్‌లు/డయాగ్నస్టిక్ సెంటర్లు మొదలైనవాటికి నిర్దేశించిన వైద్య ప్రక్రియ ప్రకారం. 3-షిఫ్ట్‌లు మరియు జనరల్ షిఫ్ట్‌లలో రోగులు మరియు వారి అటెండెంట్ల రవాణాకు బాగా సహాయపడతాయి.




లబ్దిదారులు: KGH వద్ద, విశాఖపట్నం మరియు ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా మరియు ఛత్తీస్‌గఢ్ జిల్లాల నుండి ప్రతిరోజూ సుమారు 2,000 మంది రోగులు చికిత్స నిమిత్తం వస్తుంటారు. ప్రతిరోజూ దాదాపు 1475 మంది రోగులు 27 ఎకరాల విస్తీర్ణంలో వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్న KGH యొక్క వివిధ వార్డులు, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు, ప్రయోగశాలలు మొదలైన వాటికి ఆరోగ్య సంబంధమైన సహాయానికి వెళుతున్నారు. శ్రీ ప్రవీణ్ కుమార్, CGM (సర్వీసెస్), RINL డాక్టర్ పి అశోక్ కుమార్, సూపరింటెండెంట్, KGH , డాక్టర్ జి. బుచ్చి రాజు, ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజీ, శ్రీ సి హెచ్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ,KGH ,డాక్టర్ ఈ వి ఆర్ రాజు, ఎక్స్పర్ట్ అడ్వైసోరీ కమిటీ మెంబర్, మినిస్ట్రీ అఫ్ ఎన్విరాన్మెంట్ , ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ (MoEFCC) , విశాఖ ఉక్కు కర్మాగారం, RINL యొక్క సీనియర్ అధికారులు, KGH యొక్క అనేక మంది సీనియర్ వైద్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మాజీమంత్రి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి లో చేరిన నీల సుమన్

దేవరకొండ మే 23 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణానికి చెందిన టిడిపి పట్టణ అధ్యక్షుడు నీల సుమన్ గురువారం మాజీ మంత్రి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలోకి ఆహ్వానించి బిజెపి కండువా కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీలో యువత చేరుతున్నారని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి పార్టీలో చేరానని వారన్నారు. గత 15 సంవత్సరాలుగా టిడిపి పార్టీలో పనిచేసి ఐదు సంవత్సరాలుగా టిడిపి దేవరకొండ పట్టణ ప్రెసిడెంట్ గా పని చేశానని వారు తెలిపారు. బిజెపి పార్టీలో మోడీ నాయకత్వాన్ని యావత్ భారతదేశం మొత్తం కోరుకుంటున్నాను వారన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 23 : ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వేడుకలో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మర్రి నిరంజన్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో ,సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ వివిధ కుల సంఘాల పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలలో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి: డిఇఓ భిక్షపతి

మిర్యాలగూడ, మే 23:-( వార్త మిర్రర్) అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. గురువారం మిర్యాలగూడ మండల వనరుల కేంద్రంలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, స్వ వారయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ముత్తిరెడ్డి కుంట కమ్యూనిటీ హాల్, శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో యూనిఫామ్ కుట్టే విధానాన్ని పరిశీలించి నాణ్యమైన దారం వాడి కుట్లు ఊసిపోకుండా రెండుసార్లు కుట్టాలని సూచించారు. జిల్లాలో 1280 పాఠశాలల్లో 87,015 విద్యార్థులకు యూనిఫామ్ కుట్టుటకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో స్వయం సహాయక సంఘాలకు అప్పగించామని జూన్ 6 లోపు ఒక జత యూనిఫామ్ కుట్టి పాఠశాలలకు అందించాలని మండల విద్యాధికారులు, ఐకెపి ఎపిఎంలు తరచుగా పర్యవేక్షించి షెడ్యూల్ ప్రకారం పాఠశాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 12న పాఠశాల పున ప్రారంభం నాటికి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందించాలని పేర్కొన్నారు. 80 శాతం పాఠ్యపుస్తకాలు మండల వనరుల కేంద్రానికి పంపించామని త్వరగా స్కూల్ పాయింట్ కు పంపిణీ చేయాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం ఇస్లాంపూర నందు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించి జూన్ 10 లోపు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు వేసవి సెలవులలో ఉన్న పాఠశాలల్లో జరుగుతున్న పనులను తరచుగా పర్యవేక్షించి వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో అందుబాటులో ఉంచి విద్యార్థుల నమోదు పెంచుటకు బాధ్యత వహించాలని కోరారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ ఉన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలి

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి రాథోడ్

చందంపేట మే 23 వార్తా మిర్రర్ :: ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం ప్రజా సంఘాల బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యువజన కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షులు సాయి రాథోడ్ ఒక ప్రకటనలో పట్టబద్రులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను ఓడించి తీన్మార్ మల్లన్నను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నాయకత్వంలో నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని పట్టభద్రులను కోరారు.కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, సిపిఐ, ప్రజా సంఘాలు కృషి చేయాలని సూచించారు. మండల యువజన కాంగ్రెస్ శ్రేణులు మల్లన్న గెలుపుకై పకడ్బందీగా పనిచేయాలని సూచించారు.





## ఘనంగా పూర్ణాహుతి, చక్రతీర్థం

మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు మహాపూర్ణహుతి, చక్రతీర్థ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, ఆయన సతీమణి సవిత మనోహర్ లు హాజరై, పూజా కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో కొత్తగా నిర్మించిన పుష్కరిణి(కోనేరు)ని ప్రారంభించి, చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఈ అండ్ ఎం ఏజీఎం నాగరాజు, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళు చేసే మోసాల పట్ల తస్మాత్ జాగ్రత్త

### సైబర్ నేరాలకు గురైతే చేయవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,లకు తక్షణమే కాల్ చేయండి

### సిద్దిపేట పోలీస్ కమీషనర్ అనురాధ, ఐపీఎస్

వార్త మిర్రర్ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి మే 23 : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా మీ ప్రమేయం లేకుండా వచ్చిన ఓటీపీ నెంబర్ ఇతరులకు చెప్పవద్దని,ఇతర బ్యాంకు వివరాలు చెప్పవద్దని, ఆన్లైన్లో కస్టమర్ కేర్ నెంబర్లు సెర్చ్ చేయవద్దని ,ప్రజలు ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ అనురాధ ఐపీఎస్ సూచించారు.

**సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.**



1. లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి. 2. కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్ లో అస్సలు వెతకవద్దు. ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలి. 3. అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దు. 4. లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దు. 5.అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు. 6.ఓఎల్ ఏక్స్,మ్యాజిక్ ట్రిక్స్ లాంటి యాప్స్ లలో ఆర్మీ సోల్జర్లం, ఆఫీసర్లం అంటూ ఎవరైన సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దు. 7. ఈజీ రిటర్న్స్, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు. 8. పాస్వర్డ్, ఓటీపీ, పిన్ లాంటి వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయవద్దు. 9.మీకు లాటరీ తగిలిందంటూ ఎవరైనా మెసేజ్ చేసినా, మెయిల్ పంపించినా స్పందించవద్దు అని తెలిపారు. సైబర్ నేరాలకు దురదృష్టవశాత్తు ఎవరైనా పోగొట్టుకుంటే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలి.లేదా www.cybercrime.gov.in వెబ్ సైట్లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

## వైద్య సేవలపై ప్రజలతో అత్యవసర సమావేశం



వార్త మిర్రర్ యాచారం, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 23 : యాచారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎంపీపీ కొప్పుసుకన్య బాషా గ్రామాలలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు జరుగుతున్న వైద్య సేవలకు సంబదించిన గర్భిణీ స్త్రీలు, రోగ నివారణ గురించి ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్స్, ల తో గురువారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ రాజ్యలక్ష్మి, వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.




## దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి, వారిని విద్యావంతులను చేయాలి

విశాఖపట్నం వార్త మిర్రర్ విశాఖ జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు శ్రీ టి. శ్రీరామ్మూర్తి అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం బాలల స్థితిగతులపై ఆయన మాట్లాడుతూ - బాలల అభివృద్ధికి, సంక్షేమానికి అంతా కృషి చేయాలని అన్నారు. వలస కూలీల పిల్లల పట్ల, అత్యంత వెనుకబడిన వర్గాల వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి వసతి గృహాలను విరివిగా నిర్మించాలని అన్నారు. చిన్నారులు కూడా చదువుపై దృష్టి పెట్టాలని, సమాజంలో వస్తున్న మార్పులను తెలుసుకోవాలని, ఇంటి పనులలో తల్లిదండ్రులకు సహాయ పడాలని, క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. అంతకుముందు బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధునికి గ్రంథాలయాధికారి అజయ్ కుమార్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, ప్రముఖ కవి శ్రీ కరుకు సత్తిరాజు నివాళులు అర్పించారు. అంతా గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర పై చర్చించారు.అనంతరం బొకేల తయారీ కార్యక్రమాన్ని అనసూయా దేవి ఆధ్వర్యంలో చిన్నారులు సాధన చేశారు.

# పట్టభద్రుల పోలిక కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించినలి కమిషనర్ యూనస్





మిర్యాలగూడ, మే 23:-( వార్త మిర్రర్) నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని 13 పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని, అదేవిధంగా పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. గురువారం పట్టణంలోని బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు నెంబర్ 511, 512, 513, జడ్పి బాలికొన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు నెంబర్ 509, 510, జడ్పిహెచ్ఎస్ తాళ్లగడ్డలోని పోలింగ్ కేంద్రాలు నెంబర్ 514, నాగార్జున కాలేజీలోని 515, 516, 517, ఎంపియుపిఎస్ ఈదులగూడలోని 518, 519, సుందర్ నగర్ శ్రీచైతన్య స్కూల్ లోని 520, 521 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. దాదాపు అన్ని సౌకర్యాలున్నా యని ఎన్నికల రోజు తాగు నీరు ఇతర సదుపాయాలు కల్పించాలని వార్డు ఆఫీసర్లను కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.



## చౌటుప్పల్‌లో ఎరువుల దుకాణాల తనిఖీ

### జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 23 : విత్తన డీలర్లు కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని పీడి యాక్ట్ పెడతామని జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ డీలర్లను హెచ్చరించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఎరువుల, విత్తనాల డీలర్ల దుకాణాలను గురువారం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ జిల్లాలో సరిపడా విత్తనాలు, ఎరువులు ఉన్నాయన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున విత్తన కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. విత్తనాలను ఆదికృత విత్తన డీలర్ల దుకాణాలలో కొనుగోలు చేయాలని, కొన్న తర్వాత రశీదు ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు 17వేల ఎకరాల్లో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, అందుకు సరిపడా విత్తనాలు, ఎరువులు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా పిఎసిఎస్ లో సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ముఖ్యంగా కొనుగోలు చేసిన రశీదు తో పాటు విత్తన ప్యాకెట్లను జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు...



## అనుమతి లేని వేసవి తరగతులు అడ్డుకున్న ఏబీవీపీ నాయకులు

దేవరకొండ మే 23 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు దేవరకొండ పట్టణంలో ఇటీవల నూతనంగా ప్రారంభం అయినా డిఆర్ఎస్ ప్రైవేట్ పాఠశాల లో వేసవికాలం తరగతులు నడిపిస్తుండగా ఏబీవీపీ నాయకులు డీఆర్ఎస్ పాఠశాల యజమాన్యానికి వేసవి తరగతులను నిలిపివేయాలి అంటూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యలమల గోపీచంద్ పాల్గొని వారు మాట్లాడుతూ దేవరకొండ పట్టణ పరిసరాల ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమాలకు విరుద్ధంగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో నడిపించిన రోజుకు 40% నుండి 48% డిగ్రీల ఎండలలో ప్రైవేట్ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులను నడుపుతూ విద్యార్థులని ఇబ్బందులకు గురి చేస్తే ఏబీవీపీ ఊరుకోదని వారు ప్రవేట్ పాఠశాలలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర సోషల్ మీడియా ఇన్చార్జ్ యలమల హేమ సుందర్, గుర్రం ఈశ్వర్, యశ్వంత్, మధు, కాసుల సాయి నందన్, పవన్, సైదులు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

దేవరకొండ మే 23 వార్త మిర్రర్ : ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పేర్కొన్నారు.గురువారం నాడు దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు నిరుద్యోగులు ప్రజల పక్షాన కాక తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటనికి మండలికి పంపించినట్లు అవుతుంది అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభత్వం పదేళ్లు విద్యార్థి ,నిరుద్యోగులను మోసం చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి లీకేజీలు, స్కాములు చేసి నిరుద్యోగులను ఇబ్బంది పెట్టింది. ప్రతి ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బీజేపీ పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.బీజేపీ, బీఆర్ఎస్ లు పట్టభద్రులను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలును ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్నలిస్టుగా పేరుందిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, సహాయ కార్యదర్శి ఎనిమల్ల సాయి, కోశాధికారి వట్టేపు శివకుమార్ రాజు, లక్ష్మణ్, మధు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధర్మం కోసం పనిచేసే బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించండి

### మాజీమంత్రి,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్



దేవరకొండ మే 23 వార్త మిర్రర్ : 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర అనుభవం కలిగి న బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నాడు దేవరకొండ పట్టణంలో దేవరకొండ నియోజకవర్గం శాసనమండలి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం దేవరకొండ పి.పి.ఆర్ ఫంక్షన్ హాల్ లో అసెంబ్లీ కన్వీనర్ ఏ టీ కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,విచ్చేసి మార్గదర్శనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీకి ధర్మరక్ష పరిరక్షణకు అనుగుణంగా పనిచేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా ఒక నాణ్యానికి బొమ్మ బొరుసు లాంటివి అని 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగులకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎలాంటి నోటిఫికేషన్లు లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగుల కళ్ళల్లో మట్టి కొట్టిన టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే పట్టబద్రులు తప్పు చేసిన వారు అవుతారని ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కూడా ఎలాంటి నోటిఫికేషన్లు ఉండవని ఈ రెండు పార్టీలు నిరుద్యోగులను నట్టేట ముంచే విధంగా ఉచిత హామీలు ఇస్తూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారని వీరిని నమ్మవద్దని 35 సంవత్సరాలుగా ఒకే పార్టీని ఒకే సిద్ధాంతాన్ని ఒకే జెండాను పట్టుకొని పనిచేస్తున్నటువంటి నిబద్ధతగల కార్యకర్త గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మీరంతా కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు నరేంద్ర మోడీ ఎలాంటి అవినీతి లేకుండా నిరుద్యోగులకు ఉద్యోగులకు బాసటగా నిలుస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రశ్నించే గొంతుకను శాసనమండలిలో నిలపడం కోసం దేవరకొండ నియోజకవర్గం పట్టబద్రులంతా ఒకటో నెంబర్ పై ఉండే గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేంద్ర మోడీ కి మద్దతు పలకాలని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పెద్దపల్లి ఎంపీ నేతకాని వెంకటేష్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి మనోహర్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, సుభాష్ చంద్ర జీ,కొప్పు భాష, కేతావత్ లాలు నాయక్,కర్నాటి సురేష్, అంకురి నరసింహ మల్లేష్ నాయక్ చేనమోని రాములు,వానం నరేందర్ రెడ్డి వసుకుల సుధాకర్ నక్క వెంకటేష్ నేతల వెంకటేష్ రవి నాయక్ అన్ని మండలాల అధ్యక్షులు దేవరకొండ నియోజకవర్గం లో ఉన్న ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో గల పట్టబద్రులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## పట్టుపంచల వేడుకలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

చింతపల్లి, వార్తమిర్రర్ మే 23 : చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ మల్లికార్జున్ కుమారుల పట్టు పంచల వేడుక గురువారం సాయి సుమ ంగళి గార్డెన్ లో ఘనంగా జరిగింది.ఈకార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనా వత్ బాలునాయక్ కాంగ్రెస్ పార్టీశ్రేణులతో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. మండల అధ్యక్షులు,మండల ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్య కర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, యువజన విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఘనంగా బట్టుగూడెంలో శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి కళ్యాణ మహొత్సవం

చింతపల్లి, వార్తమిర్రర్ మే 23 : చింతపల్లి మండల పరిధిలోని బట్టుగూడెం (వింజ మూరు) గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ్మ స్వామి వారి కళ్యాణ మహొత్సవంలో భాగంగా గురువారం స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. అనంతరం ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు శాలువాతో సత్కరిం చారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు,కార్యకర్తలు మహిళలు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మామిడికాయ పచ్చడి చేసిన సబితమ్మ

వార్త మిర్రర్ మే 23 : సోదరి,మనువడు ఇంద్రతో కలిసి శ్రీనగర్ కాలనీలోని ఇంట్లో ఆవకాయ పచ్చడిని తయారు చేసిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.ప్రతి ఏడాది స్వహస్తలతో పచ్చడి తయారు చేసే ఆనవాయితీని కొనసాగిస్తున్న సబితమ్మ.గత ఏడాది మంత్రిగా ఉన్నప్పుడు కూడా పచ్చడి సిద్ధం చేసిన సబితా ఇంద్రారెడ్డి ,ఇదే అంశాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసిన కుమారులు,యువనేత కార్తీక్ రెడ్డి.





## దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలు

### చింతపల్లి సాయి మందిరాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్

### పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత

### నల్గొండ పార్లమెంట్ నుంచి ఎంపీగా పోటీ చేసిన సైదిరెడ్డి గారు

చింతపల్లి, వార్తమిర్రర్ మే 23 : చింతపల్లి శ్రీ సాయిసన్నిధి ఆలయాన్ని మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, నల్లగొండ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన సైదిరెడ్డి గురువారం సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని శ్రీ సాయికృష్ణ గోకులాన్ని (గోశాల) ను దర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సాయి సన్నిధి ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ, కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య,తడకమళ్ళ శ్రీనివాస్ , పుల్లారెడ్డి ఆలయం తరుపున వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు.

## శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో విశేషమైన వైశాఖ పౌర్ణమి

విశాఖపట్నం వార్త మిర్రర్ సిటీ కే జి ఎచ్ లోపల ఇసుక కొండ గా పిలువబడే బాబాజీ కొండ పై వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో విశేషమైన వైశాఖ పౌర్ణమి సందర్భంగా ధ్వజ స్థంభం తాకి పంచ ప్రదక్షిణ లు అంటే అయిదు మార్లు ఆచరించి, శ్రీ సత్యనారాయణ స్వామి వారిని మనసారా దర్శించుకొన్నారు. పలువురు ప్రధాన అర్చకులు ఫణిహారం న ర సి ం వ ా చా ర్య లు ఆధ్వర్యంలో వ్రతాలు ఆచరించారు, -, భక్తులకు ఎండ వేడి నుండి ఇబ్బంది లేకుండా టెంట్లు, మినరల్ మంచి నీరు తదితరాలు ఏర్పాట్లు చేశామని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.బుద్ధ మహాలక్ష్మి నగేష్, తెలిపారు శ్రీ స్వామి వారి భక్తురాలు ..శ్రీమతి హేమలత ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి, విష్ణు కీర్తనలు ఆలపించిన అనంతరం కోలాటం నిర్వహించారు, స్వామి వారికీ యాలకులు దండ, తులసి మాలలు, వివిధ పుష్ప మాలలు, పళ్ళు ఊరేగింపుగా ప్రదక్షిణ ఆచరించి స్వామి వారికీ సమర్పించారు..



# ట్రైనీ అధికారుల బృందం

## కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను పరిశీలన





చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏం.సి. ఆర్ డి. హైదరాబాద్ శిక్షణలో గ్రామపంచాయతీ ఉరుమడ్ల లో( ట్రైన్ కలెక్టర్స్) సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ నియామకంలో శ్రీ ఓం ప్రకాష్ ఢిల్లీ. శ్రీ సుభాష్ సింగ్. రాజస్థాన్. శ్రీ దెబర్త మాలిక్. కలకత్తా. శ్రీ మహితీ శర్మ రాజస్థాన్. శ్రీ ఆయుష్ రాజ్ పాట్నా. నుండి ఉరుమడ్లకు ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రభుత్వం నుండి వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి శాఖల ద్వారా ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందుతున్న వివరాలు వీరి టీం గ్రామంలో తిరిగి అన్ని వివరాలు నమోదు చేసుకొని కలెక్టర్ వివరిస్తామని మీరు తెలిపారు ఇందులో మొదటగా తెలంగాణ క్రీడా ప్రాంగణంలో చిన్నారుల ఆటలకు అభినందనలు తెలుపుతూ అదేవిధంగా మొదట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ పల్లె ప్రకృతి వనం డంపింగ్ షెడ్ వైకుంఠధామం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్ల ను. ఉపాధి హామీ పథకం పనిచేస్తున్న ఉర చెరువులో కూలీలను పరిశీలించి వారు వివరించిన విషయాలను నమోదు చేసుకున్నారు తదుపరి అంగన్వాడీ కేంద్రాలను మూడింటిని సందర్శించి చిన్నపిల్లలకు గర్భిణీ బాలింతలకు ఆహార పంపిణీ విషయాలను పరిశీలించారు పరి వ్యవసాయ శాఖ. విద్యుత్ శాఖ. విద్యాశాఖ పాఠశాలలను సందర్శించారు. మరియు పోస్ట్ ఆఫీస్. ఉపాధి హామీలో హార్టికల్చర్ లో పెట్టించిన తోటలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలో పరిశీలించారు మరియు మహిళా సంఘాలకూ బ్యాంకు నుండి మంజూరైన లోన్లు తీసుకున్నవారు వారు చేస్తున్న పనుల ద్వారా ఆదాయాన్ని ఏ విధంగా సమకూర్చుకుంటున్నారు అడిగి తెలుసుకున్నారు మరియు గ్రామ పంచాయతీ గ్రామం మొత్తం మ్యాపు వేసి గ్రామస్తులను మహిళలను అభినందించారు లో ప్రత్యేక అధికారి ఎస్సీ విజయలక్ష్మి మరియు పంచాయతీ కార్యదర్శ ఏం సిద్ధి వీరస్వామి గారు గ్రామాల్లో వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులను అభినందిస్తూ గ్రామాలను అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ పథకాలు పేదవారికి చెందితే అభివృద్ధి చెందుతే దేశం అభివృద్ధి చెందినట్లుఆనీ ఈ విషయాన్ని పత్రికల ద్వారా ప్రజలకు వివరించాలని కోరారు ప్రత్యేక అధికారి ఎస్పీ విజయలక్ష్మి యమ్ పి డి ఓ ఎం. సిద్ది వీర సోమయ్య పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ కార్యాలయం ఉరుమడ్ల , ప్రజలు పాల్గొన్నారు



## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల వార్తా మిర్రర్: తెలంగాణ రాష్ట్ర ఆర్ & బి, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను మిల్లుకు తరలిస్తాం

### ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 23: రాయికల్ మండలం రామాజీపేటలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు చేస్తున్న ధర్నా విషయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లిన రాయికల్ ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం రైతులతో మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను మిల్లుకు తరలించేటట్లు,లారీ ఓనర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రంకు లారీలు తెప్పిస్తామని,వడ్ల సంచులను మిల్లుకు తరలిస్తామని, రైతులెవరు కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు.

# ఘనంగా బీరప్ప ఉత్సవాలు

## భక్తిశ్రద్ధలతో పోచమ్మకు బోనాలు



మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి : జిల్లాలోని సీతారాంపల్లి గ్రామంలో గొల్ల, కురుమ కులస్తులు సంయుక్తంగా కలిసి చేస్తున్న కుల గురువు అయ్యల భీరయ్య, కామరాతి కళ్యాణ వారోత్సవాల్లో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామంలోని సుమారు 120 కు పైగా గొల్ల,కురుమ కుటుంబాల మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. భీరప్ప కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించే భీర్న పూజారులు పసుపుతో వీర గంధాలు ఒళ్లంతా పూసుకొని, డోలు, తాళాల చప్పుళ్ళు నడుమ కటారులతో చేసే ప్రత్యేక విన్యాసాలతో పాటు పలు రకాల వైవిధ్యమైన డోలు విన్యాసాలతో నృత్య, కళా ప్రదర్శనలు చేసుకుంటూ, ఊరిలోని పోచమ్మ దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లి, పోచమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో శివశక్తుల పూనకాలు, భీర్న పూజారుల కథల నడుమ బోనం సమర్పించారు. డోలు విన్యాసాలలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న కళాకారులు, వారి విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల పెద్ద మనుషులు, కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తుంది.








## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ

నడిగూడెం, మే 23(వార్త మిర్రర్) : మండల కేంద్రమైన నడిగూడెంలో 486,487 ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్టీవో సూర్యనారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పట్టబద్ధుల ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు హాజరయ్యే ఎన్నికల సిబ్బందికి వసతి సదుపాయాలు కల్పించాలని అన్నారు.ప్రతి పోలింగ్ బూతులో ఓటర్ల కోసం త్రాగునీరు, వైద్యం, అందుబాటులో ఉండాలని అన్నారు.వేసవి దృష్ట్యా ఓటర్లకు నీడ కల్పించేటట్లు టెంట్ వెయ్యాలని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా వీల్ చైర్ లు ఏర్పాటు చేయాలన్నారు.

# ఎన్నికల విధులు నిర్వహించిన కార్మికులను ఆన్ డ్యూటీ గా పరిగణించాలి

మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన సింగరేణి క్లరికల్, ఎస్ అండ్ పిసి సిబ్బంది విధులను ఆన్ డ్యూటీ గా పరిగణించి, వారికి టిఏ, డిఏ అవకాశం కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని పర్యటనకు వచ్చిన సింగరేణి డైరెక్టర్(పా), ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉన్నప్పటికీ, పారిశ్రామిక వివాదాల చట్టం అమల్లో ఉండగా, బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కొన్ని రాష్ట్రాలలో ఆన్ డ్యూటీ గా పరిగణించినప్పటికీ, తెలంగాణలో మాత్రం సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు అన్ డ్యూటీ గా ప్రకటించకపోవడంతో వారికి వార్షిక హాజరులో నష్టం జరగడంతో పాటు దీపావళి బోనస్, లాభాల వాట తదితర అంశాలలో సైతం ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. వెంటనే ఎన్నికల విధులు నిర్వహించిన కార్మికులకు అన్ డ్యూటీ గా ప్రకటించి, వారికి టిఏ, డిఏ అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకొని, వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్డేపల్లి కుమారస్వామి, ఎస్ అండ్ పిసి పిట్ కార్యదర్శి పుప్పాల నాగేంద్రప్రసాద్, నాయకులు బండి మహిపాల్, సాయికిరణ్, మందిమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దొనికెల రమేష్, కార్యదర్శి చెట్టి వీరన్న లు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ౦దయాకర్ రెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్: తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పీఏసిఎస్ చైర్మన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి గురువారం మంత్రుల నివాసంలోని ఇంటికి వెళ్లి మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రపుల్ల మెమోరియల్ ట్రస్ట్... అవా కేర్ ఫౌండేషన్ ట్రస్ట్ సేవలు ఎంతో గొప్పవి

### జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ శ్రీవాస్తవ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 23.... తార్నాక లోని ప్రపుల్ల మెమోరియల్ ట్రస్ట్ తరఫున ఉచిత సేవలు, అవాకేర్ ఫౌండేషన్ ట్రస్ట్ తరఫున చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం, చలివేంద్రము చివరి రోజుసందర్భంగా జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ శ్రీ వాస్తవ్ విచ్చేసి చల్లటి మజ్జిగ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రశంసములను కురిపించారు. ఉచిత సర్వీస్ ని అందిస్తున్న ప్రపుల్ల మెమోరియల్ ట్రస్ట్ తరఫున గత 40 సంవత్సరాలుగా సేవానందిస్తున్న డాక్టర్ లక్కరాజు నిర్మల నరసింహారావును ఆయన అభినందించారు. వారి తరఫున సేవ చేస్తున్న మహిళా మండలిఅందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా మన ముందు కూడా సమాజానికి సేవ చేయాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా లక్కరాజు నిర్మల విశేషాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్కరాజు నిర్మల నరసింహారావు, ఓం ప్రకాష్, ఫణి భూషణ్ లత, రమా, రమ్య, మట్టం లతా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## తార్నాకలో అక్రమ నిర్మాణాన్ని తొలగించిన సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ అధికారులు

తార్నాక, వార్త మిర్రర్ మే 23..... సికింద్రాబాద్ సర్కిల్ 29 డిప్యూటీ కమీషనర్, జోనల్ కమీషనర్ అదేశాల మేరకు గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు తార్నాకలో అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. తార్నాక చౌరస్తావద్ద ఉన్న హెచ్ పి పెట్రో బంక్ యజమాని ఫుట్ పాత్ ను ఆక్రమించడంతో పాటు ఇతర నిర్మాణాన్ని చేపట్టాడు. దీంతో విషయం తెలుసుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించారు. ఫుట్ పాత్ పై ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాన్ని, హెచ్ పి బోర్డును తొలగించారు. బంక్ యజమాని ప్రక్కనే మరో కమర్షియల్ నిర్మాణాన్ని కూడా ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించాడు. దానిని మాత్రం అధికారులు తొలగించలేదు. చౌరస్తా వద్ద ఉన్న అక్రమ నిర్మాణాన్ని ఎందుకు తొలగించలేదో వారికే తెలియాలి. ఇదే విషయమై టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీస్ కూడా ఇచ్చారు. కాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఏసీపీ రజిత, టీపీఎస్ సరిత, సిబ్బంది ప్రకాష్, మౌనిక, చైన్ మెన్ లు నాగయ్య, ఆంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు అక్రమ నిర్మాణాన్ని తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రామాజీపేటలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 23 : రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు..ఐకెపి సెంటర్ కు వరి ధాన్యం తీసుకొచ్చి నెలరోజులు గడుస్తుందని,అయినా ఎవరు వడ్లను కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.లారీ డ్రైవర్లు బస్తాకు అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. అలాగే మిల్లర్లు,లారీ ఓనర్లు కుమ్మక్కై ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాలతో వడ్లు తడిసి మొలకలు వచ్చే అవకాశం ఉందన్నారు.దాదాపు రెండు గంటలకు పైగా ఎండను సైతం లెక్కచేయకుండా ధర్నా చేశారు.సమాచారం అందుకున్న రాయికల్ ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం,సీఈవో ఎలిగేటి రవికుమార్ రైతుల వద్దకు వచ్చి సర్ది చెప్పడంతో ధర్నా విరమించారు.రైతుల ధర్నాతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

# 42 శాతం రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

**రిజర్వేషన్ల పెంపు లేని స్థానిక సంస్థల ఎన్నికలతో బీసీలకు తీవ్ర నష్టం**

**రిజర్వేషన్ల పెంపుకోసం బీసీ ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు పార్టీలకతీతంగా తమ తమ పార్టీల అధిష్టానాలకు లేఖలు వ్రాయాలి..**

**బీసీల పక్షాన నిలవాలి.. లేదంటే తీవ్ర పరుణామాలు వుంటాయి**

**దాసు సురేశ్ - అధ్యక్షులు , బీసీ రాజ్యాధికార సమితి**



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా బీసీలకు 42% రిజర్వేషన్లను అమలుచేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తే బీసీల వ్యతిరేకతను చవిచూడక తప్పదని బీసీ నాయకులు ముక్త కంఠంతో నినదించారు.. బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష బీసీ ముఖ్యనాయకుల సమావేశానికి దాసు సురేశ్ అధ్యక్షతన వహించగా పలుపార్టీల ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీ , జెడ్పీటీసీలు , పలు కుల సంఘాల నాయకులు , సామాజికవేత్తలు పాల్గొన్నారు.. తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బీసీలకు తగ్గిన రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతామన్న హామీతోనే బీసీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్దతును అందించారన్నారు .. బీసీ కార్పోరేషన్లు ఫెడరేషన్లలో మృగ్యమైన బీసీనాయకత్వాన్ని పునరుద్ధరించుకోవడానికే బీసీలు కాంగ్రెస్ పక్షాన చేరారన్నారు.. మరి కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో హామీ ఇచ్చిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలన్నారు... రిజర్వేషన్ల పెంపు లేని స్థానిక సంస్థల ఎన్నికలతో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లనున్నదన్నారు.. రిజర్వేషన్ల పెంపుకోసం బీసీ ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు పార్టీలకతీతంగా గళం విప్పాలన్నారు.. ఈ అంశంపై వారి పార్టీల అధిష్టానాలకు లేఖలు వ్రాసి బీసీల పక్షాన నిలవాలన్నారు..సమగ్ర కులగణన నిర్వహించకుండా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వంపై బీసీల ప్రతిఘటనన తప్పదన్నారు..బీసీల అస్తిత్వ సమానమైన రాజకీయ రిజర్వేషన్లపై ప్రజాప్రతినిధులు స్పందించకపోతే వారి ఇళ్లను ముట్టడించడానికి సైతం వెనుకాడమన్నారు.. త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ముందే ముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికల బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీకి ఓటు నిరాకరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బహుజన సామాజికవేత్త వీజీఆర్ నారగొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తానిచ్చిన హామీనే పరిగణనలోకి తీసుకోకుండా పంచాయతీ ఎన్నికలను నిర్వహించే ప్రయత్నం చేస్తుందని, ఈ అంశంపై కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించాలన్నారు.. తెలంగాణలో సమగ్ర కులగణనకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదంతెలిపినా ఆ ప్రక్రియ ఇంకా ఒక కొలిక్కి రాకపోవడం చూస్తే ప్రభుత్వ నిబద్ధత స్పష్టమవుతుందన్నారు..

జాతీయ ఓబీసీ నాయకురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంభ సర్వే ఫలితాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే బహిర్గతం చేయాలన్నారు..42% బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికలలో అనివార్యంగా అమలుచేయాలనిఇందుకు గల సానుకూలత, చట్టపరమైన అంశాలను సహచర నాయకులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో జస్టిస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న శ్రీకాంత్, ఎంబీసీ నాయకుడు మీనా గోపి, వెంకటేష్ గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్, మారేపల్లి లక్ష్మణ్, ప్రముఖ అడ్వకేట్ వంశీకృష్ణ, మంద వెంకటస్వామి, కొండా యాదగిరి, బొమ్మ నరేందర్, బండారు పద్మావతి, గోశిక స్వప్న, పారసాని దుర్గేష్, వైద్యనాథ్ ,వివిధ రాజకీయ పార్టీల బీసీ బహుజన మైనార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు , ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు ,వివిధ బీసీ కులపెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమ దంపుని పట్టుకున్న సిద్దిపేట టాస్కోఫోర్స్, కోహెడ పోలీసులు



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే23 : సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోహెడ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో గంట ఎల్లవ్వ, గంట ఎల్లమ్మ, గంట బుచ్చమ్మ, ముగ్గురు కలసి కోహెడ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని ఎక్కువ రేటుకు అమ్ముదామని అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం డంపు చేసి పెట్టినారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది కోహెడ ఎస్ఐ తిరుపతి, సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు.కోహెడ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలో కోహెడ ఎస్సై తిరుపతి, టాస్కోఫర్స్ పోలీసులు పాల్గొన్నారు.

# సాయి రామ దేవాలయంలో ఘనంగా వైశాఖ పౌర్ణమి వేడుకలు

**కోరుట్ల సాయి బాబా గుడి లో దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**అన్నదానం ఏర్పాట్ల లో సిబ్బంది విఫలం.. భక్తుల ఇబ్బందులు**



కోరుట్ల, వార్త మిర్రర్ ప్రతినిధి, మే 23. రెండో షిర్డీగా పేరుగాంచిన జగిత్యాల జిల్లా కోరుట్ల సాయి బాబా ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. కోరుట్ల కే కొంగు బంగారం అయినటువంటి శ్రీ సాయి రామ దేవాలయంలో స్వామివారికి వైశాఖ పౌర్ణమి (బుద్ధ పౌర్ణమి) పురస్కరించుకొని అలయ ప్రధాన అర్చకులు నారంబట్ల రమేష్ శర్మ, వైదిక నిర్వాహణలో సహ అర్చకులు వినయ్ శర్మ, కిరణ్ శర్మ ల అధ్వర్యంలో సాయిబాబా విగ్రహానికి ఉదయం ఐదు గంటలకు కాకడ హారతి, (మేలుకొలుపు హారతి) తో ప్రారంభమై స్వామివారికి విశేష అభిషేకం, అభిషేక హారతి, సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఘన%శీ%గా నిర్వహించారు. కోరిన కోరికలు తీరుతాయని భక్తులు ముడుపులు కట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు విశేష అర్చనలు, మధ్యాహ్న హారతి, పల్లకి సేవ, చావడి ఉత్సవం, భజనలు, తీర్థ ప్రసాద వితరణ అన్నదానము విశేషంగా జరిగాయి. వేసవి సెలవులు కావడంతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో దూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. దీనితో ఆలయ పరిసరాలు భక్తులతో, భక్తుల వాహనాలతో కిక్కిరిసి పోయింది. పలు గ్రామాల నుంచి పలు జిల్లాల నుంచి సాయిబాబా దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దికి అనుగుణంగా ఆలయ అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదానం కార్యక్రమం వద్ద సుమారు గంటల నుండి క్యూ లైన్ లో నిల్చోని మహిళలు సొమ్మసిల్లి పడిపోగా త్రాగడానికి నీరు లేదని భక్తులు అసహనం వ్యక్తం చేశారు. భక్తుల తాకిడిని అంచనా వేయని ఆలయ అధికారులకి, నిర్వాహకులకు భక్తుల నుండి విమర్శలు వెల్లువెత్తాయి.

# శ్రీ గంగా భవాని దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**దేవాలయ చైర్మన్ గా రాసమల్ల వీరస్వామి..అధ్యక్షులుగా రాసమల్ల ఆంజనేయులు**





సంస్థాన్ నారాయణపూర్ మే 23 :( వార్త మిర్రర్ ) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో ఉన్న శ్రీ గంగాభవాని దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. దేవాలయ కమిటీ చైర్మన్ గా రాస మల్ల వీరస్వామి, దేవాలయ అధ్యక్షులుగా రాసమల్ల అంజనేయులు ని ఏకగ్రీవంగా నియమించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి జాతర ఉత్సవాలకు మా వంతుగా కృషి చేస్తామన్నారు... మా ఎన్నికకు సహకరించిన కుల సంఘం నాయకులకు దేవాలయ కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు పాలెం రాజు గౌడ్



ఎల్బీనగర్,23 మే : రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని నల్గొండ జిల్లా నుండి కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మంత్రి క్యాంప్ ఆఫీసులో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పూల బోకేలను అందజేశారు. జిల్లా యువజన విభాగం సీనియర్ నాయకుడు, చిట్యాల మండలం, ఏపూరు గ్రామ కాంగ్రెస్ నాయకుడు పాలెం రాజు గౌడ్ పెద్ద ఎత్తున కార్యకర్తలతో మంత్రి వెంకటరెడ్డి నివాసానికి భారీ ర్యాలీతో తరలి వెళ్లి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలబోకెను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాలెం రాజు గౌడ్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ ఉమ్మడి జిల్లాలకు చెందిన అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి పదములోకి పయనిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలెం నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలి

**బీసీల రాజకీయ అవకాశాలను కాలరాస్తే ఓటుతో గుణపాఠం చెప్తాం**

**కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో వార్త మిర్రర్ టీవీ ప్రతినిధితో బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని, కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాలని కోరారు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లను కల్పించకుండా స్థానిక సంస్థ ఎన్నికలకు వెళితే బీసీ సంఘాలు భారీ ఎత్తున ఉద్యమిస్తాయని హెచ్చరించారు లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఎలాంటి రిజర్వేషన్లను కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు కులగనన సామాజిక న్యాయం పేరుతో లబ్ధి పొందిన కాంగ్రెస్ పార్టీ వాటిని విస్మరించి బీసీలకు మరొకసారి మోసం చేసేందుకు సిద్ధమైందని ఆరోపించారు కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్



## శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 23 : భూపతిపూర్ లో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సాలలో బాగంగా నేడు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు తిరునగిరి వెంకట గోవింద రాజస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శుక్రవారం రోజున జాతర, అన్నదాన కార్యక్రమం, రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల అర్చకులు రామకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపిపి యచమనెని మహేశ్వర్ రావు, నూకల గంగాధర్, బోగ రాజశేఖర్, కామని లక్ష్మణ్ మరియు గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.



## బుద్ధ పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 23 : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బుద్ధ పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో పండితులు శివ శంకర శర్మ ప్రత్యేక పూజలు అర్చనలు చేసి, మంగళ హారతులు ఇచ్చారు.. బుద్ధ పౌర్ణమి సందర్భంగా వివిధ గ్రామాల నుండి అనేక భక్తులు వచ్చారు.. అనంతరం భక్తులకు అన్నదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, సింగనీ నవీన్, సురకంటి నాగిరెడ్డి, కటిక రాజేశం, సామల్ల మధు, చిన్న లింబాద్రిగౌడ్, నేరెళ్ల లక్ష్మయ్య, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు:.ఎస్.ఐ.జి. అజయ్ కుమార్**




నడిగూడెం, మే 23(వార్త మిర్రర్) : మండల కేంద్రంలో గల కొల్లు లక్ష్మీ నర్సమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ ఐ జి. అజయ్ కుమార్ తెలిపారు.గురువారం తన కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల తాసిల్దార్ ఆదేశాల మేరకు తేదీ 24.05.2024 నుండి 31.05.2024 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నందున కేంద్రాల వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నిమిషాల నుంచి 5:30 నిమిషాల వరకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని అన్ని జిరాక్స్ షాపులు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్షా సమయం వరకు మూసివేయాలని తెలిపారు.

# సంక్షోభంలో చేనేత పరిశ్రమ

**స్వచ్ఛమైన పట్టు చీరల స్థానంలో ప్రింటింగ్ డూప్లికేట్ చీరను తయారు చేస్తున్న కేటుగాళ్లు**

**దిక్కుతోచని స్థితిలో చేనేత కార్మికులు**

**పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ**



సంస్థాన్ నారాయణపురం మే23:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలోచేనేత కార్మికులు చేతితో తమ మగ్గాల మీద తయారుచేసినటువంటి స్వచ్ఛమైన పట్టు చీరల స్థానంలో కొంతమంది కేటుగాళ్లు ప్రింటింగ్ డూప్లికేట్ చీరలను తయారుచేసి విక్రయిస్తున్నారు అని పద్మశాలి యువజన సంఘం నాయకులు సింగం కృష్ణ తెలియజేశారు.ఒక పట్టు చీర ధర 10000 పదివేల రూపాయలు ఉండగా ప్రింటింగ్ డూప్లికేట్ చీర కేవలం 1000 ఒకవెయ్యి రూపాయలకు మాత్రమే లభిస్తుంది.ఈ పరిస్థితి వల్ల చేనేత కార్మికుల ఉత్పత్తులు చీరలు అమ్ముడుపోక గుట్టలు గుట్టలుగా చీరలు పెరుగుపోయాయి. వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ఎక్కువ మంది జీవనం సాధించేటువంటి వృత్తి చేనేత వృత్తి. ఇటువంటి వృత్తి కుంటు పడడం వల్ల చేనేత కార్మికులు రోడ్డున పడ్డారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ డూప్లికేట్ ప్రింటింగ్ చీరల తయారీని అడ్డుకొని చేనేత కార్మికులు ఉత్పత్తి చేసినటువంటి చీరలను అమ్ముకునే సౌకర్యం కల్పించి,చేనేత కార్మికులను ఆదుకోవాలని చేనేత కార్మికులు కోరుకుంటున్నారు.



## ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ మోత్కూరు మే 23 : మోత్కూర్ లో రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి, ఏగమాటి రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో సోమేశ్వర స్టోన్ క్రషర్స్ వారు మరియు కాంగ్రెస్ నాయకులు గుజ్జం లక్ష్మీ నరసింహ రెడ్డి, అడ్వకేట్ పర్రెపాటి యుగంధర్, జిల్లా యూత్ వింగ్ బీసు శ్రీకాంత్ గౌడ్,టౌన్ అధ్యక్షుడు రామచంద్రు గౌడ్,పైళ్ల నర్సిరెడ్డి,కారుపోతుల వెంకట్, మెంట నగేష్,కొనతం నరేందర్ రెడ్డి,తీగల నర్సింహారెడ్డి, పురుగుల నర్సింహ, MD. ఆయాజ్, సుధాగాని పాండు,పన్నాల శ్రీనివాస్ రెడ్డి,లెంకల వేణు,చేతరాసి వీరస్వామి, రాంపెల్లి సురేష్,మెంట సురేష్,బీసు శ్రవణ్,ఆకుల రవి,గణగాని నర్సింహ, తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

### జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేత





వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 23: నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావల్సిన మార్చి ఏప్రిల్ మే 3 నెలల వేతనాలతో పాటు 7నెలల పి ఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఎన్ఎం,ల్యాబ్ టెక్నీషియన్స్ ఫార్మసిస్ట్ డ్రైవర్స్ వివిధ రకాల క్యాడర్ లకు సంబంధించి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కవ్వం లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని ఏ ఎన్ ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత తెలిపారు3 నెలల వేతనాలు7నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించాలని ల్యాబ్ టెక్నీషియన్ ఏ ఎన్ ఎంఫార్మసిస్ట్, డ్రైవర్ల విభాగాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్ ను కలిసి గురువారం హైదరాబాద్ లో వినతి పత్రం ఇచ్చామని పడాల మమత తెలిపారు ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద మధ్యతరగతికి చెందినవారే ఉన్నామని అన్నారు గత మార్చి ఏప్రిల్ మే 3 నెలల వేతనాలు అందకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు దినసరి నెలసరి ఖర్చులు చెల్లింపులు చేయలేక కుటుంబ పోషణ కష్టతరముగా మారిందన్నారు కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించి పది రోజుల్లోగా పెండింగ్లో ఉన్న వేతనాలను ఇస్తామని ఏరియార్స్ కు సమయం పడుతుందని చెప్పారని మమత వివరించారు అలాగే జగిత్యాల జిల్లాలో ఏఐటియూసి నాయకులు వెన్న మహేష్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి వేతనాలు పీఆర్సీ బకాయిలు చెల్లించాలని కలెక్టరేట్ లో వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ల సంఘ0 పక్షానశంకర్ డ్రైవర్ల పక్షాన రాంరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ల తిరుమలరెడ్డి సమీ ఆనంద్ పండరి రాజశేఖర్ రాణి నరసింహ ఏ ఎన్ ఎం లు అనురాధ ధనలక్ష్మి మాదేశి శిరీషా మేరీ మరియా శైలజ పద్మ శృతి చందు సత్యనారాయణ సంతోష్ సురేష్ గంగాధర్ తిరుమలేష్ వివిధ క్యాడర్ ఉద్యోగులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో సామాన్య ప్రజలను విద్యార్థులను అన్ని విధాలా ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మాల్లన్న అని కొనియాడారు, దేశ చరిత్రలో ఎవ్వరు చేయని రాజకీయాన్ని మల్లన్న తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమేనన్నారు, దేశ చరిత్రలో ఎవరు చేయని చాలెంజ్ నీ తన పాలన నచ్చుకుంటే ఓటుని వాపస్ తీసుకుని విధానాన్ని చెప్పిన మొదటి వ్యక్తి మల్లన్న, ఒక బీసీ సామాజిక వర్గం నుంచి నిరుపేద కుటుంబం నుంచి వచ్చి అనేక సమస్యల మీద తన గలాన్ని వినిపించి నిరుపేద నిరుద్యోగ అన్యానికి గురైన పేద ప్రజలను అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేసి అన్యానిదిరించిన వ్యక్తి మల్లన్న, నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేరుగా మాట్లాడి చొరవ తీసుకుంటాడని పేర్కొన్నారు, సమస్యలన్నీ పరిష్కార%శీ% కావాలంటే పట్ట బద్రులైన విద్యార్థులు,ఉద్యోగులు,ఉపాద్యాయులు,అధ్యాపకులు,ప్రభుత్వ,ప్రయివేటు స%శీ%స్థల్లో పనిచేసే పట్ట బద్రులందరూ కలిసి తీన్మార్ మల్లన్నకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, రమేష్ నాయక్, జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# అంగరంగా వైభవంగా శ్రీ బాల నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

### పోటెత్తిన భక్తులు, వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి







చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ బాల నరసింహ స్వామి దేవాలయం నందు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తోపాటు చిట్యాల మున్సిపల్ పాలకవర్గం మరియు వంశపారపర్యంగా గుడి బాధ్యతలు నిర్వహిస్తున్న పెద్దలు పాల్గొనడం జరిగింది స్వామివారి కల్యాణాన్ని చూడటానికి వేల సంఖ్యలో భక్తులు విచ్చేయడం జరిగింది స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి దీవెనలు భక్తులు పొందారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చిట్యాల ప్రజలు అందరూ సుఖశాంతులతో స్వామివారి దీవెనలు అందరిపై ఉండి అందరూ సంతోషంగా ఉండాలని స్వామివారి కరుణాకటాక్షాలతో అందరూ ఆనందంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ అన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బాల నరసింహ స్వామి దేవాలయ చైర్మన్ బోర్ర రెడ్డి, కోనేటి కృష్ణ, బెల్లీ సత్తయ్య, సిలివేరు శేఖర్, జిట్ట చంద్రకాంత్, గంట శ్రీనివాస్ రెడ్డి, కునూరు అంజయ్య, కునూరు సైదులు, కునూరు మధు, తదితరులు పాల్గొన్నారు

## విశ్వకర్మ పురస్కారాల ను విజయవంతం చేయాలి




వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 23:విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ హైద్రాబాద్ వారి 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 2024 సంవత్సరానికి గాను దేశంలోని వివిద రాష్ట్రల నుండి 55 మందిని ఎన్నుకొని వారికి పురస్కారాలు అందించాలని నిర్ణయించారు అందులో భాగంగా విశ్వబ్రాహ్మణ యువతకు ఇచ్చే "విశ్వకర్మ వారియర్స్ పురస్కారాన్ని ఢిల్లీ లోన మిగతా నిర్వహించే విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ కార్యక్రమంలో ఆయా రంగాల్లో విశేష ప్రతిభను కనబరిచి అసమాన్య కృషితో ఈ సమాజ శ్రేయస్సుకై తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తోన్న విశ్వబ్రాహ్మణ వరేణ్యులకు విశ్వకర్మ లెజెండరీ అవార్డ్ ను అందజేయనున్నారు అందులో భాగంగా ఇట్టి అవార్డుకు మన జగిత్యాల జిల్లాకు చెందిన బ్రహ్మ శ్రీ సంకోజి వెంకటరమణ విశ్వకర్మ లెజెండరీ అవార్డు కు ఎన్నిక కావడం విశేషం ఇట్టి అవార్డును ఈ నెల 26 తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో జరిగే కార్యక్రమం లో అందజేయబడును ఈ సందర్భంగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎం ఎల్ సి టి. జీవన్ రెడ్డి టివి సత్యం టివి సూర్యం కళాశ్రీ గుండేటి రాజు అలిశెట్టి రాజు కందుకూరి నాగరాజు పడాల సత్యం దండే గోవర్ధన్ రామకృష్ణ తదితరులు హర్షం వెలిబుచ్చారు



## రాపర్తి సురేష్ గౌడ్ సహకారంతో మృతుని కుటుంబానికి 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బచ్చనగోని చంద్రయ్య మృతి చెందగా వారి కుటుంబానికి స్ఫూర్తి విద్య కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ,సహకారంతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు ,మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని పేద కుటుంబాలకు ఆపద వస్తే బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు ఆర్థిక సహాయం అందజేసిన రాపర్తి సురేష్ గౌడ్ ని బిఆర్ఎస్,నాయకులు అభినందించారు. గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపదొచ్చిన రాపర్తి సురేష్ గౌడ్ ముందుండాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి ,నారాయణపూర్ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, బిఆర్ఎస్ నాయకులు జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంక టేష్, ఉప్పల ఆంజనేయులు, చిలువేరు శంకర్, రాచకొండ గిరి, సికీలమెట్ల ప్రభాకర్, బాకారం నాగరాజు, బొమ్మగోని రఘు,రాపర్తి కరుణకర్ ,సుర్వీ వెంకటేష్ పాల్గొన్నారు.




## పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదు విద్యార్థిని అభినందించిన మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి

వార్త మిర్రర్ జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 23 పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని జగిత్యాల మున్సిపల్ చైర్పెరన్ అడువాల జ్యోతి అన్నారుప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఈ పి సెట్ ఫలితాల్లో జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన సరిగల్ల శ్రీయ 2009 వ ర్యాంకు సాధించిన సందర్భంగా గురువారం జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ అడువల జ్యోతి పుష్పగుచ్చం అందించి విద్యార్థినీ అభినందించారు

ఈ సందర్భంగా ఛైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలోనూ ఏదో ఒక కోణంలో ప్రతిభ దాగి ఉంటుందన్నారుప్రతిభను గుర్తించి వారిని అదే మార్గంలోనే రాణించేలా ప్రోత్సహించాలని తల్లి తండ్రులకు ఆమే సూచించారుఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ లు పాల్గొన్నారు



## రక్తదానంతో అపారమైన మానవియత జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి

### అవార్డు గ్రహీత చింత సుధీర్ కు ఘన సన్మానం

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి :మే23: రక్త దానం చేయడం రక్త ధాతలతో చేయించడంలో అపారమైన మానవియత దాగి ఉందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్న0 కిషన్ రెడ్డి అన్నారు రక్త దానం చేయడం చేయించడంతో పాటు కరోనా విపత్కర సమయంలో తన ఆటోనే అంబులెన్సుగా మార్చి 103 రోజులు కరోనా పేషేంట్లకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించడం తో పాటు భోజన వసతి కల్పించిన జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు చింత సుధీర్ హైదరాబాద్ కు చెందిన సంస్థ ఇటీవల మహా మయురా సేవా అవార్డ్ అందించిన సందర్భంగా గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్లో జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సుధీర్ ను ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్న0 కిషన్ రెడ్డి భోగ కూడామాట్లాడుతూ రక్తదానం తో ఒకరికి ప్రాణధానం చేసినట్లవుతుందని పేర్కొన్నారుఅత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేయడం ఆపదలో సాయం చేసినట్లేనని తెలిపారు జగిత్యాల జిల్లాలో మొట్టమొదటి సారిగా ఒక సామాన్య వ్యక్తి 6 వేలకు పైగా రక్తదానాలు చేయించి తాను స్వయంగా 54 సార్లు రక్తదానం చేసి సుధీర్ సమాజంలో అదర్శంగా నిలిచాడని కిషన్ రెడ్డి కొనియాడారు. కృత్రిమంగా దొరకని రక్తాన్ని దానం చేయడమంటే వారు జీవితంలో రాణిస్తారనే దానికి సంకేతమన్నారుఉదారతతో రక్తదానం అభాగ్యులకు ప్రాణ దానం లాంటిదని చెబుతూ యువత రక్తదానం చేయడానికి చైతన్యం తీసుకువస్తున్నా సుధీర్ ను సన్మానించుకోవడం బాధ్యత అని కిషన్ రెడ్డి తెలిపారుసుధీర్ తో కేకు కట్ చేయించగా పాత్రికేయులు శాలువలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు కార్యక్రమంలో పాత్రికేయులు ద్యావర సంజీవరాజు కళాశ్రీ గుండేటి రాజు తిరునగరి శ్రీనివాస్,పెండెం మహేందర్ పిస్క సంపత్ కొంకటి మహేంద్ర నాథ్ ఆముధ లింగారెడ్డి చింత రోజా తారక్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038